

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 24 అక్టోబర్ 2025








- రాయలచెరువును పరిశీలించిన ఎమ్మెల్యే నాని
- చెరువులలో చేరుతున్న వర్షపు నీరు
- సాగుతున్న స్వర్ణముఖి ఉద్యతంగా తలకోన ఏరు
- చంద్రగిరి జగనన్న కాలనీ జలమయం
- దెబ్బతిన్న రైతుల పంటలు

# వర్షంతో అతలాకుతలం..

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో వర్షాలు చంద్రగిరి నియోజకవర్గాన్ని ముంచె త్తాయి. మంగళ ,బుధ, గురు వారాల్లో జోరుగా వర్షం కురుస్తోంది. నియోజకవర్గంలో భారీ వర్షాలు కురవడంతో ప్రజలు అతలాకు తలమయ్యారు. రామచంద్రపురం మండలం లోని రాయల్ చెరువుకు వర్షపు నీరు జోరుగా రావడంతో పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు.

దీంతో వాగులు, వంకలు, జలపాతాలు ఉదృతంగా ప్రవహిస్తు న్నాయి. పలు చోట్ల చెరువుల్లోకి నీరు చేరుతోంది. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో పలు చోట్ల రోడ్డు కల్వర్టులు దెబ్బతిన్నాయి. పంటలు దెబ్బతిన్నాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. చంద్రగిరి మండలంలోని తొండవాడ వద్ద సర్వర్ణముకి నదికి జలకళ సంతరించుకొంది. రవణప్పగారిపల్లె వద్ద స్వర్ణముఖి నది పొంగి బ్రిడ్జి మీదుగా వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించాయి. పలు ప్రాంతాల్లోని స్వర్ణముఖినదితో పాటు కల్లేటి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సమీప ప్రాంతాల రైతులను అధికారులు అప్రమత్తం చేశారు. తిరుమలకు ద్రాహార్తిని అందిస్తున్న కళ్యాణి డాములో సైతం 19 అడుగుల మేర నీరు చేరింది. యర్రావారిపాళెం మండలంలోని తలకోన ఏరు ఉదృతంగా ప్రవహిస్తోంది. తలకోన జలపాతం దగ్గరకు అధికారులు భక్తులను అనుమతించడం లేదు. అలాగే వలసపల్లి, బోడేవాండ్లపల్లి, కోటకాడపల్లి మార్గమధ్యంలో తలకోన వంక ఉధృతంగా ప్రవహిస్తుం డడంతో ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. పాకాల మండలం వడ్డేపల్లె వద్దనున్న చెరువు, సామిరెడ్డిపల్లె, పెద్ద చెరువులు మొరవెత్తాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. పాకాలలోని విద్యుత్

మిగతా 2లో..





శంకరయ్య ఎడి

మల్లికార్జున ఎఇ

సూర్య ఎఫెక్ట్

## ఏపి ఎస్పీడిసిఎల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్

# ఇంటి దొంగల సస్పెన్షన్

**గూడూరు, మేజర్‌న్యూస్**


ఎపి ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని గూడూరు డివిజన్ విద్యుత్ పరికరాల గోడౌన్‌లో అవకతవకలకు పాల్పడిన పర్యవేక్షణ అధికారులు ను సిఎండి (ఛైర్మెన్ అండ్ మేనిజింగ్ డైరెక్టర్) సస్పెండ్ చేస్తూ ఉర్వులు జారీ చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ గురవయ్య పేర్కొన్నారు. ఈనెల 7వ తేదిన నెల్లటూరులోని "విద్యుత్ పరికరాల గోడౌన్‌లో ఇంటి దొంగలు" శీర్షికతో నేటి దినపత్రిక "సూర్య" వెలుగులోకి తీసుకు నావడం జరిగింది. దీనిపై అప్పట్లో ఉన్నతాధికారులు చాచివేత దోరణితో సద్దు మణిగిందని పుకార్లు షికార్లు చేసినా ఆ సిఎండి మార్పు... ఐఎస్ అధికారి శివశంకర్ సిఎండిగా బాధ్యతలు చేపట్టడంతో చర్యలు తీసుకోవడం జరిగి పోయింది. ఎపి ఎస్పీడి సిఎల్ పరిధిలోని గూడూరు డిస్ట్రిక్ట్ స్టోర్స్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న బి మల్లికార్జున, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పి శంకరయ్యలను సస్పెండ్ చేస్తూ ఎపి ఎస్పీడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్ డి) కె. గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు డిస్ట్రిక్ట్ స్టోర్స్‌లో విద్యుత్ పరికరాలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు

మిగతా 2లో..




# భాకరాపేట ఘాట్ లో మొరాయించిన ఆర్టీసీ బస్సు

2లో



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం

బడుగు బలహీన వర్గాల ఉద్యమ నాయకునికి పట్టం..

# ప్రధాన కార్యదర్శిగా షణ్ముగం..

### జాతీయ అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపిన షణ్ముగం..

**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించి నిత్యం వారి సమస్య పరిష్కారంలో నిమగ్నమై బడుగులకు మహానేతగా పేరుగాంచిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగంను జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మెంబర్ అఫ్ పార్లమెంట్ ఆర్ కృష్ణయ్య జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. గురువారం హైదరాబాదులోని జాతీయ బీసీ సంక్షేమ కార్యాలయంలో ఈ మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా షణ్ముగం కు నియామక పత్రాన్ని అందించారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి అక్కడినుండి జాతీయ స్థాయి వరకు ఎదిగిన షణ్ముగం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి సమస్య పరిష్కారానికి చేసిన ఉద్యమాలను గుర్తించిన జాతీయ నాయకత్వం ఆయనకు సముచిత న్యాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి షణ్ముగం మాట్లాడుతూ తనపై ప్రగాఢమైన నమ్మకాన్ని ఉంచి తనను జాతీయ బీసీ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు అలాగే పార్లమెంటు

మిగతా 2లో..

మొదటిపేజీ తరువాయి వార్తలు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా షణ్ముగం..



జాతీయ బీసీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శిగా నియామకం పత్రాన్ని అందుకుంటున్న షణ్ముగం

సభ్యులు ఆర్ కృష్ణయ్య జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎదుగుదలకు తనకు వెన్నంటూ ఉండి సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులకు అలాగే బడుగు బలహీన వర్గాల తన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవితో దేశస్థాయిలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసే అవకాశం లభించిందని ఈ పదవితో తన బాధ్యతలు మరింత పెరిగాయని బడుగు బలహీన వర్గాల సమస్యలను వారికి అన్ని రంగాలలో సముచిత న్యాయం కల్పించే విధంగా కృషి చేయడంతో పాటు బీసీలకు జనాభా గణన మేరకు చెందవలసిన రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. అలాగే దేశంలో అన్ని కులాలకు ఘనంగా జరుగుతుంటే కేవలం బీసీ కులాలకు మాత్రం గణన జరగడంలేదని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి బీసీలందరి ఐక్యతతో కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. జాతీయస్థాయిలో ఏ రాష్ట్రంలోనైనా ఆ రాష్ట్ర బీసీ జనాభా ప్రకారం వారికి చదవలసిన హక్కులను కల్పించేందుకు నిరంతరం జాతి స్థాయిలో ఉద్యమిస్తానని కూడా ఈ సందర్భంగా షణ్ముగం పేర్కొన్నారు

## ఎపి ఎస్పీడిసిఎల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్ "ఇంటి దొంగల" సస్పెన్షన్

నిర్ధారణ అయిన నేపథ్యంలో వారిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేశారని, అదేవిధంగా ఈ అంశంపై వివరణ కోరుతూ నెల్లూరు సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ టెక్నికల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ బాలచంద్రకు షోకాజ్ నోటీసును జారీ చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వర్షంతో జనజీవనం అతలాకుతలం

సబ్ స్టేషన్ వద్ద రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రామచంద్రాపురం మండలంలోని అనుపల్లె, నెత్త కుప్పం ప్రాంతాల నుంచి వరదనీరు భారీగా రాయ లచెరువుకు చేరుతోంది. గోకులాపురం చెరువు పూర్తిగా నిండి, పెద్దేటి వాగు ఉప్పొంగి పంట పొలాలపై ప్రవహిస్తోంది. తహసీల్దార్ మధుసూదన్ రావు, ఎస్ఐ భక్తవత్సలం, ఎంపీడీఓ శ్రీనివాసులు తదితరులు రాయలచెరువు, పెద్దేటి వాగు పరిసరా లను పరిశీలించారు. చేతికంది వచ్చిన వరి, వేరుశనగ పంటలు నీట మునిగి మొలకెత్తడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తిరుపతి రూరల్ మండలంలోని సాయినగర్, లిం గేశ్వరనగర్, అవిలాల పంచాయతీల్లోని కాలనీలు వర్షపు నీటికి మురుగునీరు తోడై అస్తవ్యస్తంగా మారాయి. మల్లంగుంట, వేదాంతపురం, చిగురువాడ పంచాయతీల్లోని పలు కాలనీల్లోకి వరదనీరు చేరింది. కేసీపేట పంచాయతీ భాగ్య నగరం నుంచి తనపల్లెకు వెళ్లే మార్గంలో వరద నీటి ప్రవాహానికి రాకపోకలు ఆగిపోయాయి. కేసీపేట పరిసరాల్లో వరినాట్ల పొలాలు పూర్తిగా నీట మునిగాయి. శ్రీపద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం నుంచి జాతీయ రహదా రికి చేరుకునే మార్గంలో స్పందన టవర్స్ వద్ద వర దనీరు భారీగా చేరడంతో అపార్ట్మెంట్ వాసులు రాక పోకలకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### స్విమ్స్ డైరెక్టర్ కు కార్మికులు సామూహిక వినతి



**తిరుపతి (వైద్యం), మేజర్ న్యూస్:** స్విమ్స్ కార్మికుల సమస్యలు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నదని ఈ సమస్యలు పరిష్కారం చేయాలని పలుదపాలు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదని గురువారం స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి. స్విమ్స్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్ర మాన్ని ఉద్దేశించి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె వేణుగోపాల్, నగర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి. బుజ్జి, ఎన్ మాధవ్, ఆనంద్ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిం చారు. స్విమ్స్ ఆస్పత్రిలో 800 మంది కార్మికుల సమస్యలు మూడు సంవత్సరాలుగా కొనసాగు తుంటే యాజమాన్యం పరిష్కరించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. గత జూన్ నెలలో కార్మికులు అధికారులకు సమస్యలు చెప్పి చెప్పి విసిగిపోయి సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేయడం జరిగింది.సమస్యల పరిష్కరిం చాల్సిన స్విమ్స్ యాజమాన్యం టీటీడీ యాజ మాన్యం సమస్యను పరిష్కరించకుండా మరింత జఠిలం చేశారన్నారు.ఎస్మా ప్రయోగిస్తాం సమ్మెలో ఉన్న కార్మికులు విధుల్లోకి చేరకుంటే విధుల నుంచి బహిష్కరిస్తా మని బెదిరింపులకు పూనుకు న్నారు. అయితే బెదిరింపులు లెక్కచేయని కార్మికులు ఎమర్జెన్సీ మినహా మిగిలిన వార్డులన్నీ విధులు బహిష్కరించి బైఠాయించడం జరిగిందని అన్నారు. ఈ పోరాటం నగరం అంతా చర్చిని యంసమైంది, ఏమైపోతుందో అన్న ఆందోళనలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో, ఏ ఎస్ పి జోక్యం చేసుకొని టీటీడీ స్విమ్స్ యాజమాన్యాలతో చర్చలు జరిపి మూడు మాసాల గడువు కావాలని ఈ మూడు మాసాలలో శానిటేషన్ పేరు తొలగించి కార్మికులకు జీతాలు పెంచుతామని సమ్మె కాలంలో కార్మికులు పెట్టిన అన్ని డిమాం డ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికా రులు ఇచ్చిన గడువు మూడు మాసాలు దాటి పోయి మూడు వారాలు పూర్తయింది. అయినా అధికా రులు ఎంతవరకు సమస్యను ముందుకు తీసుకు పోయి పరిష్కరించకుండా ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికైనా సమస్య పరిష్కారం కావాలని కార్మికులందరూ పెద్ద ఎత్తున సామూహిక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు ఇచ్చిన హామీలు నిద్రమత్తులో మరిచిపోయారేమో లేక పరిష్కారం చేయకూడదని ఉద్దేశంతో ఉన్నారో ఏమో తెలియడం లేదు కానీ మీరు ఇచ్చిన గడువు పూర్తయింది మా సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు గుర్తు చేయడం జరిగిందని అన్నారు. ధర్నా అనంతరం స్విమ్స్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్, టీటీడీ అకౌంటెంట్, కార్మికులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి ఈ సమస్యపై యస్కీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వాళ్లు రిపోర్టు టిటిడి కి ఇచ్చారని ఈ సమస్య చివరి దశలో ఉంది అతి తొందరలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని శానిటేషన్ పదాన్ని తొలగించి కార్మికులకు న్యాయం చేస్తామని సమ్మె కాలం డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారిచ్చిన హామీతో ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే మరల మరో పోరాటానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందని సిఐటియు నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భాకరాపేట ఘాట్ లో మొరాయించిన ఆర్టీసీ బస్సు

### ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

**చంద్రగిరి, మేజర్ న్యూస్** ఆర్టీసీ బస్సు లు మొరాయించడం ప్రయాణికులు ఇబ్బంది పడడం ఇటీవల సర్వసాధారణంగా మారింది. గంటల సమయం వేరొక బస్సు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటున్నది. ఇదే క్రమంలో గురువారం చంద్రగిరి మండలం భాకరాపేట భాకరాపేట కనుమ రహదారిలో రాయచోటి డిపోకు చెందిన బస్సు రహదారి మధ్యలో మొరాయించింది . దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా బస్సు ఇంజిన్ అకస్మాత్తుగా ఆగిపోవడంతో రహదారిపై ఆగిపోయింది. బస్సును స్టార్ట్ చేసేందుకు డ్రైవర్ తీవ్రంగా ప్రయత్నం చేశారు. ఇంజిన్ స్టార్ట్ కాకపోవడంతో డ్రైవర్ చేసిన ప్రయత్నం వృధాగా మారింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రయాణికులు వేరొక బస్సు కోసం ఎదురుచూపులు. చూడాల్సి వచ్చింది. ఆ దారిలో వచ్చే బస్సులన్నీ ఫుల్ గా రావడంతో ప్రయాణికుల ఇబ్బందులు తప్పలేదు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సును సక్రమంగా మెయింటెనెన్స్ చేసి రూటుకు పంపితే ఇలాంటి పరిస్థితులు ఉండేది కాదని ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌ను సన్మానించిన ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట ఏఎంసి చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ కు నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఘన సన్మానం జరిగింది.నాయుడుపేట ఎఎంసి చైర్మన్‌గా నియమితులైన ఉయ్యాల ప్రవీణ్ మొట్ట మొదటిసారి మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,ఎంపీడీఓ కే సురేష్ బాబు,పలువురు అధికారులు ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈ నెల 25న ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాక

### ఏపీ ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ సభను జయప్రదం చేయాలి..

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** ఈనెల 25న రాష్ట్ర జేఏసీ ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ చిత్తూరు జిల్లాకు రానున్నారని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు తెలిపారు. గురువారం స్థానిక ఏపీ ఎన్జీవో అతిథి భవనం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 తాలూకాల పునర్విభజన పూర్తి అయిన సందర్భంగా తిరుపతికి ఐదు తాలూ కాలు అన్నమయ్య జిల్లా రాయచోటికి సంబంధించిన 3 మదనపల్లి, వాయ ల్పాడు పీలేరు మూడు తాలూకాలు కేటాయించడం జరిగిందని ప్రస్తుతం మిగిలిన 6 ఆరు తాలూకాల స్థితిగతులు ఎలా ఉండాలో భవిష్యత్తులో ఏ విధమైనటువంటి కార్య క్రమాలు చేపట్టాలో ప్రభుత్వానికి ఉద్యోగుల పాత్ర ఎలాంటిదో తదితర అంశాల పై జరిగే సమావేశము ఎన్జీవో హెూం చిత్తూరు నందు శనివారం అనగా 25 వ తారీఖున ఉదయం 10 గం లకు గాంధీ విగ్ర హం నుండి ర్యాలీ గా ప్రారంభమై ఎన్ జి ఒ భవనం వరకు వాతా వరణం అనుకూలించే పరిస్థితుల్లో ఊరేగింపుతో ప్రారంభమై ఎన్జీవో భవనం నందు జరుగు సమావేశంలో పాల్గొంటారని., కావున జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యా యులు, మహిళా ఉద్యోగులు పెన్షనర్లు తప్పనిసరిగా పై సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.



## పోలీస్ అమరవీరుల వారోత్సవ సందర్బంగా ర్యాలీ



**నగరి, మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సాయంత్రం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు...నగరి డిఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ పర్యవేక్షణలో సాయంత్రం నగరి పట్టణం లోని ఓంశక్తి గుడి నుండి టవర్ క్లాక్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా అమరవీరుల యొక్క త్యాగాలను స్మరణ చేసుకుంటూ...వారి కుటుంబాలకు మేమున్నాం అని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ విక్రమ్, యస్. ఐ విజయ నాయక్, సిబ్బంది, మహిళా పోలీస్ లు, నగరి లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ లోని బాలురు మరియు బాలికలు హాజరవ్వడం జరిగింది.

# స్మశాన వాటికకు మోక్షం లేదా..?

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ళు పై పడుతున్న నేటికీ కొన్ని గ్రామాలు మౌలిక వసతులు నోచుకోవడం లేదు. కనీస వసతులు అయిన పక్కా రోడ్డు, విద్యుత్ దీపాలు,తాగునీటి సరఫరా, నివాసయోగ్య మైన ఇల్లు, ప్రయాణానికి సౌకర్యవంతమైన రోడ్లు కల్పనే కరువు అనుకుంటే మృతి చెందిన మృతదేహాలను ఖననం చేయడానికి స్మశాన వాటికలు నోచుకోవడం లేదు.ఎక్కడో ఉన్న స్థలాలో ఖననం చేయడానికి డొంక దారి లేక అస్తవ్యస్తమైన అడ్డదారుల్లో, నేటి వాగుల్లో నారుమడులు వేసిన పొలాల్లో వెళ్ళవలసిన దుర్భిక్ష పరిస్థితి నెలకొంది.ఇందుకు నిదర్శనంగానే పెళ్లకూరు మండలంలోని రావులపాడు పంచాయతి.రావులపాడు



పంచాయతీలో సుమారు 170 కుటుంబాలు జీవిస్తున్నాయి. రావులపాడు పంచాయతీలో మృతదేహాలను పూడ్చడానికి స్మశాన వాటికకు దారిలేదు. నేటికీ రాష్ట్రంలో ఎందరో ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. మరెన్నో పార్టీ నేతలు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేల నుండి మంత్రి పదవుల వరకు కొనసాగిన రావులపాడు పంచాయతీలో స్మశాన దారి లేదు.ఇప్పటికైనా జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు స్పందించి స్మశాన వాటికకు దారి చూపాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# ఎంపీడీవో గారు..సమస్యలపై స్పందించండి

### -మాజీ ఎంపీపీ మురళీకృష్ణ





**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలో నెలకొన్న సమస్యలపై స్పందించాలని పెద్దపంజాణి మండల మాజీ ఎంపీపీ మురళీకృష్ణ కోరారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలో పారిశుధ్యం లోపించి పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకున్నదని వీధుల్లో మురుగునీరు నిల్వలతో త్రాగునీటి పైపులైన్లకు లీకేజీ కారణంగా మురుగునీరు మంచినీటిలో కలుషితమవడంతో గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. గ్రామ ప్రాంతాల్లో అనేక సమస్యలు ఉన్నకూడా సమస్యలే లేనట్లు ఎంపీడీవో వ్యవహార శైలి ఉందని వాపోయారు. ప్రజా ప్రతినిధులు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చినా నిమ్మకు నీరేసినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులుగా ఉండి కూడా గ్రామాలలో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కరించుకోలేని స్థితిలో నేడు ఉన్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎంపీడీవో స్పందించి పంచాయతీ అధికారులు,ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మాజీ ఎంపీపీ కోరారు.

## ఫోక్సో కేసులో ముద్దాయికి శిక్ష

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు 2 పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీఎస్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాలికను వేధింపులకు గురి చేస్తున్న గుండాల యేసు (24)కు మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. 22 ఫిబ్రవరి 2022న జరిగిన ఘటనపై నమోదు చేసిన క్రైమ్ నం.12/2022, U/s 341, 323, 354(A), 354(D), 506 IPC r/w 5(j) POCSO ACT-2012 కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం, నెల్లూరు న్యాయమూర్తి సిరిపిరెడ్డి సుమ విచారణ పూర్తిచేసి నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. ఈ ఘటనపై అప్పటి 2 టౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ తిరుపతయ్య కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు జరిపి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం కోర్టు విచారణ సమయంలో రెండవ పట్టణ సిఐ శ్రీనివాస్, గూడూరు డీఎస్పీ గీతాకుమారి పర్యవేక్షణలో సాక్షులను స్వయంగా హాజరుచేసి, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎఎస్ఐ బాదుషా, కోర్టు కానిస్టేబుల్ ప్రదీప్ సహకారంతో విచారణను సమర్థవంతంగా పూర్తి చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఈ కేసు విచారణలో నిందితుడు శిక్షకు గురవడం పట్ల అభినందనలు తెలిపారు. "మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసి శిక్ష పడేలా చేశిన సిబ్బందిని అభినందించారు.

## తిరుపతి రూయా ఆసుపత్రిలో ముగ్గురు అనాధలు మృతి





**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** ఏ దిక్కు లేకుండా అనాథలుగా జీవనం సాగిస్తూ ఈనెల 21 న తిరుపతి రుయా హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు , వృద్ధుడు (65), వృద్ధుడు (60) మహిళ (54) ఏళ్ళ వయసు గల ముగ్గురు 21 వ తేదీ ఒకరు మృతి చెందగా 22 వ తేదీ ఇద్దరు మృతి చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి వెస్ట్ పోలీసులు మృత దేహాలను పరిశీలించారు. మృతుల వద్ద ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులుగా గుర్తించారు. మృదేహాలను మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు. మృతుల కుటుంబ సభ్యులు గానీ బంధువులు గాని సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే తిరుపతి వెస్ట్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

## మాజీ సర్పంచ్‌కు ఘన నివాళులు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పెళ్లకూరు మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్కుపల్లి రమణయ్య (78)బుధవారం అనారోగ్యంతో కన్నుమూసారు. సమాచారం అందుకున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్,వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి రావులపాడు గ్రామానికి చేరుకొని అక్కుపల్లి రమణయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తార్పాలిన్ పట్ల పంపిణీ

**గుడిపాల, మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తుపాను బాధ్యితులకు సహాయార్థం కిచెన్ కిట్లు,తార్పాలిన్లను గురువారం పంపిణీ చేయడం జరిగిందని ఆ జిల్లా కార్యదర్శి సహదేవ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో రెడ్ క్రాస్ గుడిపాల బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో పెరుమాళ్ల కుప్పం ఎస్టీ కాలనీలోని 27 మంది కుటుంబాలకు తార్పాలిన్ పంపిణీ చేసినట్లు తెలిపారు.అలాగే తుఫానుకు మండలంలోని






గొల్లమడుగు గ్రామంలో చంద్రావతి సతీష్ ఇల్లు కూలిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రెడ్ క్రాస్ వారు ఆ కుటుంబానికి కిచెన్ కిట్, తార్పాలిన్ పంపిణీ చేశామన్నారు. మండలంలో వర్షాల వల్ల ఇల్లు దెబ్బ తినడం వంటివి జరిగితే వాటిని రెడ్ క్రాస్ దృష్టికి తీసుకొస్తే దాతల సహాయంతో సహకారం అందిస్తామని తెలిపారు. గుడిపాల మండలంలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింతగా పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపాల రెడ్ క్రాస్ కార్యదర్శి నంబిక్ రాజ్, ఏవో గోపి, ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి, సభ్యులు ప్రభుదాస్, గురు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిల్వ గోదాంపై ఆకస్మిక దాడులు

### - 150కేజీల ప్లాస్టిక్ కవర్లు సీజ్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో గిరింపేటలోని ప్లాస్టిక్ కవర్ల నిల్వ గోదాంపై నగర పాలక సంస్థ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు... గురువారం ఎంహెచ్వో డా. లోకేష్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య విభాగం అధికారులు గిరింపేట పగడమాను వీధిలోని ప్లాస్టిక్ గోదాం పై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. నిషేధించిన సుమారు 150 కేజీల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను గుర్తించి సీజ్ చేశారు. రూ.5వేలు అపరాధ రుసుం విధించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.





## రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగించిన యువత

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆర్ అండ్ బి రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగించిన యువకులను పలువురు అభినం దించారు. వెదురుకుప్పం మండలం మారేపల్లి సమీపంలోని ఆర్ అండ్ బి రహదారిపై వర్షాల కారణంగా మట్టి పేరుకుపోయింది. దీంతో వాహన శోధకులు



పదరాని పాట్లు పడుతుండేవారు. దీనిని గమనించిన మారేపల్లి యూత్ ఆధ్వర్యంలో గురు వారం పేరుకుపోయిన మట్టిని జెసిబి లు పెట్టి తొలగించారు. మరి కొంతమంది యువత గ్రామస్తులతో కలిసిపలుగు, పార చేతపట్టి శ్రమదానంతో రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించారు. దీంతో యువత చేసిన సాహసాన్ని పలువురు అభినందించారు.

**RAYALASEEMA INSTITUTE OF INFORMATION AND MANAGEMENT SCIENCES (RIMS)**
Approved by AICTE, New Delhi. Affiliated to SVU, Tirupati.
D.No.19-8-150 Bairagipatteda, TIRUPATI-517 501 (A.P.)
Website: www.rimstirupati.in Email: riims1994@gmail.com
**B-CATEGORY & SPOT ADMISSIONS-2025-26**
Applications are invited for admission into I year MBA/MCA/M.Sc (Computer Science) for the academic year 2025-26 under **"B" Category Seats and SPOT ADMISSIONS.** The admissions will be done based on the Guidelines issued by APSCHE, Guntur.

| Course | MBA | MCA | M.Sc. (CS) |
|---|---|---|---|
| Seats | Intake-120 \| B Cat.-36 | Intake-120 \| B Cat.-36 | Intake-40 \| B Cat.-08 |

The filled in application form along with the application fee of Rs.100/- should be submitted along with the necessary enclosures on or before **25-10-2025.**
Contact: 9866175113/9440578783
PRINCIPAL

**KMM COLLEGES :: TIRUPATI-517102**
Ph: 9642674353, 9866742584
https://kmmips.ac.in, Email: kmmips@gmail.com
CAT-B & SPOT ADMISSIONS FOR THE ACADEMIC YEAR 2025-26 in to MBA & MCA

| College Name | K M M INSTITUTE OF TECHNOLOGY & SCIENCE (Affiliated To JNTUA , ANANTAPURAMU) | K M M INSTITUTE OF POSTGRADUATE STUDIES (Affiliated To S.V.University, TIRUPATI) |
|---|---|---|
| Course & Intake | MBA - 180 | MCA - 180 |
| CAT-B Seats | 54 | 54 |
| ICET Code | KMMT | KMMC |

Seats are available under CAT-B & SPOT ADMISSIONS in 1st Year MBA & 1st Year MCA Eligibility & Admission Procedure: As per guidelines of APSCHE. (AP ICET-2025 Admissions). Application available in college website. Eligible candidates contact immediately with Original Certificates in our college on or before 24-10-2025 at 10 AM.
- Principal

# వైభవోపేతంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కుంభాభిషేకం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలంలోని కమ్మ కండ్రిగ ఆది ఆంధ్ర వాడలో గురువారం శ్రీ మాతమ్మ ఆలయ కుంభాభిషేకం వైభవోపేతంగా జరిగింది. మంగళవారం గణపతి హోమం, వాస్తు హోమంతో ప్రారంభమైంది బుధవారం వివిధ రకాల పూజలు, హోమాలు నిర్వహించారు గురువారం వేకువజామున 3 గంటలకు మాతమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేదపండితులు వేదమంత్రోచ్చారణలు నడుమ వేడుకగా జరిగింది అనంతరం వివిధ పూజలు నిర్వహించి 10-30 గంటలకు పూర్ణాహుతి తో ముగించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తుల ను మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కాకర్ల లంభోధర నాయుడు, కమ్మ కండ్రిగ సర్పంచ్ కాకార్ల కావ్య, ఉపసర్పంచ్ కాకర్ల వేణుగోపాల్ నాయుడు దంపతులు పాల్గొన్నారు.

# కల్యాణి డ్యామ్‌లో పెరిగిన నీటిమట్టం.. పర్యాటకులకు అనుమతి నిరాకరణ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని కళ్యాణి నదిపై నిర్మించిన కళ్యాణి డ్యామ్ లో నీటిమట్టం పెరిగింది. దీంతో పర్యాటకులను కళ్యాణి డ్యామ్ వద్దకు అధికారులు అనుమతించడం లేదు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేట సమీపం లోని కళ్యాణి డ్యామ్ జలకళ సంతరించుకొంది. గత నాలుగు రోజు లుగా భారీ వర్షాలకు నీటిమట్టం పెరిగింది. రెండు రోజుల ముందు 836 అడుగులు ఉండగా.. గురువారం సాయంత్రానికి 857 అడుగు లకు చేరింది. రాగిమానుకోన, అనుమకోన, అబ్బాలమేరు, చీకుమా నుకోన, గుండాల పెంట వాగుల నుంచి వరద నీరు ఎక్కువగా వస్తోంది. కళ్యాణి అటవీ ప్రాంతం నుంచి సైతం వర్షపు నీరు భారీగా రావడంతో డ్యామ్ లోకి నీరు చేరుతుంది. ఇలాగే మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే మరో 20 అడుగుల పైన నీరు చేరే అవకాశం ఉందని తిరపతి ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. కళ్యాణి డ్యాం వద్ద పర్యాటకులను ఎవరిని అనుమతించడం లేదు. వర్ష బీభత్సం వల్ల డ్యా మ్‌కి ఎలాంటి అంతరాయాలు ఏం పడకూడదని అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండా లని ఉన్నతాధికారులు సూచించడంతో కళ్యాణి డాం వద్ద అనునిత్యం ఇరిగేషన్ అధికారులు నీటిమట్టాన్ని పరిశీలిస్తున్నారు. గురువారం సాయంత్రం అధికారులు కళ్యాణి డ్యామ్‌ను పరిశీలించారు.








## విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

**- ఎస్వీయూ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం**

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూలోని యూనియన్ బ్యాంక్ రోడ్డు సమీ పంలో భారీ ప్రమాదం పొంచి ఉన్నా అధి కారులు పట్టించుకోకపోవడం దారుణమని రాయలసీమ ఓబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు విజయ ఉత్తరాధి ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎస్వీయూలోని రోడ్లలో పెద్దఎత్తున వర్షం నీరు నిలిచిపోయిందన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు అడుగడుగునా ట్రాన్స్ ఫార్మర్ కిందుగా నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం దారుణమన్నారు. ప్రమాదకర పరిస్థితి ఉన్నా అధికారులు, సిబ్బంది కనీసం సూచిక బోర్డులను ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టక పోవడం దారుణమన్నారు. తక్షణం అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు.

## శ్రీనివాసుని దర్శించుకున్న బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు చాముండేశ్వరి నాథ్

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో చాముండేశ్వరి నాథ్ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలి అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ గత వారం ముందు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ ఎన్నికల ముందు వచ్చాను.బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక



అయిన తర్వాత శ్రీవారికి మొక్కులు చెల్లించాను.తెలుగోడిగా బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ లోకి వెళ్లడం చాలా సంతోషంగా ఉంది. ఆంధ్రా,తెలంగాణ క్రికెటర్లకు సహాయం చేసి పైకి తెస్తాను.ఆసియా,ఐసీసీ వరల్డ్ కప్ మ్యాచుల్లో ఇండియా,పాకిస్తాన్ ఆడే మ్యాచులను వేరే దేశాల్లో వేదిక చేయాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది.ఆసియా కప్‌ను ఇండియాకు తీసుకొచ్చేందుకు ఐసీసీతో సంప్రదింపులు చేస్తున్నాం.

## శాస్త్రోక్తంగా ఆకాశదీపోత్సవం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం రెండవ రోజు గురువారం ఆకాశ దీపోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఊంజల్ సేవా మండపం వద్ద ఉన్న ఆకాశ దీపోత్సవ స్తంభం వద్ద వేద పండితులు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపపు చిమ్మెలో సాయం సంధ్య సమయాన దీపాన్ని వెలిగించి భక్తుల జయజయ ధ్వానాలు నడుమ ఆకాశ దీపాన్ని స్తంభం మీదికి అధిరోహింప చేశారు.



## మల్లిమడుగు రిజర్వాయర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో 4 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మల్లెమడుగు రిజర్వాయర్ నిండడంతో పదిగెట్లు ఎత్తి నీటిని దిగుకు విడుదల చేస్తున్నారు. గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి రిజర్వాయర్ ను పరిశీలించారు. నీటి విడుదల వల్ల ప్రాజెక్టు దిగువన గ్రామాలకు ఏమైనా ముప్పు ఉందా అని తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వరదలను అంచనా వేస్తూ నీటిని దిగువకు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు మల్లెమడుగు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేయాలని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విన్నవించడం జరిగిందని తెలిపారు.

## పన్ను చెల్లింపు దారులు అప్రమత్తంగా ఉండాలి

**- ఆస్తి పన్ను కట్టమని ఫోన్ కాల్స్**
**- ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పన్నులు చెల్లించొద్దు**
**: కమిషనర్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పన్నులు చెల్లించాలని ఫోన్ చేసే సైబర్ నేరగాళ్ల పట్ల పన్ను చెల్లింపుదారులు అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. ఇంటి ఆస్తి పన్నులు చెల్లించాలని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పన్ను చెల్లింపుదారుల వివరాలు చెప్పి ఫోన్ పే, గూగుల్ ప్లే ద్వారా డబ్బులు చెల్లించాలని మోసం చేస్తున్నారని ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పన్ను చెల్లించమని కమిషనర్, ఇతర అధికారులు ఎవరికీ నేరుగా ఫోన్ చేయరని, ఫోన్ పే, స్కానర్ కు డబ్బులు పంపమని చెప్పే అవకాశం లేదన్నారు. కానీ నగరపాలక



పరిధిలో పలువురు ఆస్తి పన్ను చెల్లింపుదారులకు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి.. నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామని చెప్పి.. ఫోన్ పే ద్వారా పన్నులు చెల్లించాలని అడుగుతున్నారని చెప్పారు. 7013798610 నెంబర్ నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ విషయంపై పన్ను చెల్లింపు దారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇలాంటి ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని, డబ్బులు చెల్లించవద్దన్నారు. ఫేక్ ఫోన్ కాల్స్ పై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పన్ను చెల్లింపు దారులు ఏమైనా సందేహాలు ఉన్నా, పన్నులు చెల్లించాలన్నా నేరుగా నగరపాలక కార్యాలయంలోని పురసేవ కేంద్రం, సీడీఎంఏ వెబ్ సైట్, వార్డు సచివాలయ పరిధిలో అడ్మిన్ కార్యదర్శిని సంప్రదించాలన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే భూమన విచారణ

**- ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ధ్వజం**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నాయని, అందులో భాగంగానే తమ పార్టీ సీనియర్ నేత, టీడీపీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని పోలీసులకు విచారణకు పిలిచారని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి విమర్శించారు. టీటీడీకి సంబంధించిన గోశాల గోవులు పెద్ద సంఖ్యలో మరణించడంపై వివరాలు బయట పెట్టారనే కారణంతో ఇవాళ భూమనను ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు విచారణకు పిలిచారు. పోలీసుల విచారణకు వెళ్లిన భూమన వెంట, తిరుపతి ఎంపీ గురుమూర్తి కూడా నడిచారు. ఎస్వీ యూనివర్సిటీ వద్ద మీడియాతో ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. టీటీడీలో గోమాతల మరణాలపై భూమన ఆధారాలతో సహా బయటపెట్టారని ఆయన గుర్తు చేశారు. తప్పుల్ని సరిదిద్దుకోడానికి, వాస్తవాల్ని బయటపెట్టిన భూమనను విచారణ పేరుతో వేధించడం సబబు కాదని ఆయన తప్పు పట్టారు. అసలే గోవులే మరణించలేదని సీఎం చంద్రబాబు, అందుకు విరుద్ధంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు,



ఈవో వేర్వేరు సంఖ్యలు చెప్తారన్నారు. గోవుల మరణాలపై పాలకుల్లోనే స్పష్టత లేదని ఆయన గుర్తు చేశారు. విచారణ పేరుతో గంటల తరబడి విచారించడం తగదని గురుమూర్తి మండిపడ్డారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ, అలాగే నకిలీ మద్యం తయారీ తదితర అంశాలపై తీవ్ర ప్రజావ్యతిరేకత కనిపిస్తోందన్నారు. ఇలాంటి వాటి నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించే డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే భూమనను విచారణకు పిలిచారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తన పద్ధతుల్ని మానుకుని, హామీల అమలుకు ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

## నవంబర్ 1 నుంచి 10 వరకు
# అగస్త్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తొండవాడ స్వర్ణముఖినది ఒడ్డున వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో నవంబరు 1 నుంచి 10వ తేదీ వరకు రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో తొలిరోజు ఉదయం విభూది అభిషేకం, సాయంత్రం ఉత్సవాలకు భూమిపూజ చేయనున్నారు. 2న అంకురార్పణ, కలశస్థాపన, మండపారా ధన, గణపతి హోమం, ధ్వజారోహణం, పూర్ణాహుతి జరుగుతుంది. రాత్రి 7 గంటలకు మూషిక వాహనంపై వినాయకస్వామి, 3న ఉదయం మయూర వాహనంపై సుబ్రమణ్యంస్వామి, రాత్రి సింహ వాహనంపై ఆనందవల్లీ అమ్మవారు, 4న ఉదయం శేష వాహనం, రాత్రి భూత వాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగిస్తారు.,5వతేదీ రాత్రి నందీ వాహనంపై, 6న కామధేను వాహనంపై, 7న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై, 8న కల్పతరువు వాహనంపై, 9న నంది, రావణాసుర వాహనా లపై స్వామిఅమ్మవార్లు దర్శన మిస్తారని ఆలయ ధర్మకర్త మొగిలి రఘునాథరెడ్డి వివరించారు.



## అభిషేకం టికెట్లుపై ఆంక్షలు ఎందుకు

**– దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : దక్షిణ కైలాస క్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అభిషేక టికెట్లు పై ఆన్లైన్ పేరట ఆంక్షలు పెట్టడం బాధాకరమని, పవిత్ర కార్తీక మాసంలో ప్రతి భక్తుడు అభిషేక సేవలో పాల్గొనే విధంగా ఆన్లైన్, ఆఫ్ లైన్ లోనూ అభిషేక టికెట్లు జారీ చేసేలా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుడు అభిషేక ప్రియుడిగా పురాణాలు పేర్కొంటున్నాయని, పవిత్ర కార్తీక మాసంలో పరమేశ్వరునికి అభిషేకం చేస్తే ఎంతో పుణ్యఫలంగా భక్తులు భావిస్తారని అలాంటి పవిత్ర కార్తీక మాసంలో అభిషేక టికెట్లు భక్తులకు అందరికీ లభించకపోవడం తగదన్నారు. ఆలయంలో అన్ని సేవలు, పూజలు ఆన్లైన్ లో పెట్టేటప్పుడు కోటి 40 లక్షలు వెచ్చించి ఎందుకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆన్లైన్లో నే సేవలు బుక్ చేసుకున్నప్పుడు ప్రత్యేకంగా కౌంటర్లు అవసరం లేదు కదా! ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులు ఇస్తున్న ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిలను పరిగణలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకొని ప్రతి భక్తుడు సంతృప్తి చెందే విధంగా కార్యాచరణ ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. స్వామి అమ్మవార్ల అభిషేక టికెట్లు ఒక్కో కాలానికి కేవలం ఇరవై మాత్రమే పెట్టడం, ఆఫ్ లైన్ లో టికెట్లు లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న సామాన్య భక్తులకు ఆన్లైన్ విధానం తెలియకపోవడం,ఆన్లైన్ చేసినట్లు విస్తృత ప్రచారం లేకపోవడం, సామాన్య భక్తులకు ఆన్లైన్ విధానంలో బుక్ చేసుకునే విధానం తెలిసి ఉండాలని, నేటికీ అనేకమంది ఆన్లైన్ విధానంలో బుక్ చేసుకునే అవకాశం లేదని గుర్తు చేశారు. అభిషేక సేవలో సంస్కరణలు తీసుకువచ్చి అధికమంది అభిషేక సేవను తిలకించే విధంగా ఆఫ్ లైన్, ఆన్లైన్లో టికెట్లు జారీ చేస్తూ మూడో కాల అభిషేకాన్ని కూడా పునర్ధరణ చేసి పవిత్ర కార్తీక మాసంలో అధిక మంది భక్తులు వాయు లింగేశ్వరుని అభిషేకాన్ని మనసా వాంఛా తిలకించి దర్శన భాగ్యం పొందే విధంగా చేయాలన్నారు. ప్రధానంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది కాలం నుంచి వాయు లింగేశ్వరునికి నాలుగు కాలాల్లో అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు అభిషేక ప్రియుడైన పరమేశ్వరునికి రుద్రాభిషేకం చేయించడమే ప్రధానంగా ఉండేదని గుర్తు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఆన్లైన్ విధానం తెలియకుండా అభిషేకం చేసుకునే అవకాశం లేకుండా అసంతృప్తితో వెనక తిరిగిపోయే పరిస్థితి నెలకొంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పందించి రానున్న కార్తీక సోమవారం లోపల నిర్ణయాలు తీసుకొని అభిషేక సేవలు అధిక మంది భక్తులు ఉపయోగించుకునే విధంగా ఆన్లైన్లోనూ, ఆఫ్ లైన్ లోనూ జారీ చేసి నాలుగు కాలాలు లోనూ అభిషేక సేవలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు నోచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కల్తీ మద్యం పాపం నాటి వైకాపా ప్రభుత్వానిదే : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కల్తీ మద్యం పాపం నాటి వైసీపీ ప్రభుత్వానిదేనని, ఐదేళ్లు కల్తీ మద్యం మాఫియా నడిపి.. వేలకోట్లు దోచుకుని.. ఇప్పుడు ఏమీ తెలియనట్లు కూటమి ప్రభుత్వంపై నిందల మోపుతున్నారని ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ విమర్శించారు. గురువారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠను దెబ్బతీయాలని ఉద్దేశంతో కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ తయారు చేసి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జనార్దన్ రావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడం, జోగి రమేష్ అనుచరుడు సురేష్ ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేంద్రం ఆచూకీని ఎక్సైజ్ పోలీసులకు ఫోన్ చేసి చెప్పడం వంటివి పరిశీలిస్తే కుట్ర జరుగుతోందని తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నిటిని గుప్పెట్లో పెట్టుకుని జే బ్రాండ్ మాత్రమే తయారు చేశారని, ఈ బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్నారు. వేల మంది ప్రాణాలు కోల్పోగా, లక్షల మంది అనారోగ్యం పాలైన విషయం ప్రజలకు తెలుసన్నారు. ఎక్కడో.. ఎవరో తప్పు చేస్తే.. దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని.. పోలీసు విచారణలో వైసీపీ నాటకాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. కల్తీ మద్యం విషయంలో కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని, సంఘటన జరిగిన వెంటనే తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టే దిశగా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుందని, వినియోగదారుల కోసం ప్రత్యేకంగా "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ను తీసుకొచ్చినట్టు చెప్పారు. యాప్ ద్వారా మద్యం ఒరిజినల్లా, నకిలీనా అని గుర్తించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, చిత్తూరులో నూతన మద్యం పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఏ స్థాయిలో కూడా మద్యం కల్తీ అయ్యేందుకు వీలు లేకుండా డిస్టలరీలు, డిపోలు, మద్యం షాపులు బార్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, శాంపిళ్లను సేకరించడం జరుగుతుందన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

**– ఏదైనా అవసరమైతే 0877-2236007 ఫోన్ చేయండి**

**– ఎమ్మెల్యే పులివర్తి నాని**



**చంద్రగిరి మెజర్‌న్యూస్ :** బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడన వలన చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని కోరారు. గురువారం నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. సాయంత్రం ప్రజల అప్రమత్తంగా ఉండాలంటూ, వర్షాల్లో ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రజలు సురక్షితంగా ఉండాలంటూ తెలియజేశారు. అత్యధికంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు వీలైనంతవరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఎమ్మెల్యే చెప్పారు. ఏదైనా ఇబ్బందులు సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు. దీనికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ ను ఆయన ఏర్పాటు చేశారు. 0877-2236007 నెంబర్కు ఫోన్ చేసి ప్రజలు తమ అవసరాలను తెలియజేయవచ్చని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ నెంబరు 24 గంటలు అందుబాటులో ఉంటుందని శాసనసభ్యులు నాని తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వర్ణముకినది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, బ్రిడ్జిలు కల్వర్టులు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

## స్వచ్ఛత హీసేవాలో నాయకత్వ పాత్ర పోషించాలి

**– అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేశ చంద్ర**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మహిళలు స్వచ్ఛత హీసేవా కార్యక్రమలలో నాయకత్వ పాత్ర పోషించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేశ్ చంద్ర పిలుపునిచ్చారు. పద్మావతి మహిళా వర్సిటీ, సీబీసీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛోత్సవ్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వచ్ఛత హీ సేవా 2.0 కార్యక్రమంలో



మహిళలకు నాయకత్వ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఇందువల్ల శానిటేషన్ కార్యక్రమాలు మరింత ఫలప్రదంగా సాగడమే కాకుండా, సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో, ఘన వ్యర్థాల ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలు లభించడంలో దోహదపడుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవా 2025 దేశంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, మహిళల భద్రత, పరిశుభ్రత శానిటరీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఐ.వి. లలిత మాట్లాడుతూ క్యాంపస్‌లో స్వచ్ఛత ప్రమాణాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచడంలో ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛత హీ సేవా అంశంపై నిర్వహించిన ఎలోక్యూషన్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి.మాధవి, యువశ్రీ, వి.ఉమా, సీబీసీ అధికారి పి.హరి కృష్ణ పాల్గొన్నారు.

## కూచివారిపల్లి లో గజరాజుల విహారం

**వరుస ఏనుగుల దాడులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**–భయాందోళనలో కూచి వారి పల్లి ప్రజలు**

**–స్పందించని అధికార యంత్రాంగం**

**చంద్రగిరి మేజర్‌న్యూస్ :** మొన్న యల్లంపల్లి.... నిన్న చిన్న రామాపురం... నేడు కూచివారి పల్లి గ్రామాల్లో ఏనుగులు పంట పొలాలపై వరుస దాడులు చేస్తున్నాయి. దీంతో రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ భయాందోళన చెందుతున్నారు. రైతుల సమస్యలను అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినబడుతున్నాయి.

**వివరాలు ఇలా ఉన్నాయి :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎల్లంపల్లి చిన్న రామాపురం కూచి వారి పల్లి భీమవరం పరిసర ప్రాంతాల్లో ఏనుగులు పంట పొలాలను గత నెల రోజులుగా నాశనం చేస్తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏనుగుల దాడులను నివారించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. రాత్రిపూట 8 గంటల పైన ఏనుగుల గుంపులు పంట పొలాల పైకి వచ్చి నాశనం చేస్తున్నాయి. అదే క్రమంలో బుధవారం రాత్రి కూచువారిపల్లిలో రైతుల పంట పొలాలను నాశనం చేశాయి. గజరాజుల దాడుల్లో పంట పొలాలు నాశనం అయిపోతున్నప్పటికీ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురుస్తున్నప్పటికీ రాత్రిపూట కంటిమీద కునుకు లేకుండా ఏనుగుల దాడులను నివారించేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఏనుగుల దాడులను నివారించాలని ఈ ప్రాంత ప్రజలు అభ్యర్థిస్తున్నారు.





## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో టిడిపి ఎమ్మెల్సీ ఆలపాట రాజేంద్ర, సినీ నటుడు తేజ సజ్జ మరియు డైరెక్టర్ ఘట్టమనేని కార్తీక్‌లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలి అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





# కల్తీ మద్యం పాపం వైకాపాదే - జిల్లా టిడిపి నాయకులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కల్తీ మద్యం పాపం నాటి వైకాపా ప్రభుత్వానిదేనని, ఐదేళ్ల కల్తీ మద్యం మాఫియా నడిపి 3,500 వేల కోట్ల దోచుకుని.. ఇప్పుడు ఏమీ తెలియనట్లు కూటమి ప్రభుత్వంపై నిందల మోపుతున్నారని చిత్తూరు జిల్లా టీడీపీ నాయకులు విమర్శించారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు సి.ఆర్ రాజన్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతో కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ తయారు చేసి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జనార్ధన్ రావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడం, జోగి రమేష్ అనుచరుడు సురేష్ ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేంద్రం ఆచూకీని ఎక్సైజ్ పోలీసులకు ఫోన్ చేసి చెప్పడం వంటివి పరిశీలిస్తే కుట్ర జరుగుతోందని తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నిటిని గుప్పెట్లో పెట్టుకుని జె బ్రాండ్ మాత్రమే తయారు చేశారని, ఈ బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్నారు. వేల మంది ప్రాణాలు కోల్పోగా, లక్షల మంది అనారోగ్యం పాలైన విషయం ప్రజలకు తెలుసన్నారు. ఎక్కడో.. ఎవరో తప్పు చేస్తే.. దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని.. పోలీసు విచారణలో వైసీపీ నాటకాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. కల్తీ మద్యం విషయంలో కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని, సంఘటన జరిగిన వెంటనే తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టే దిశగా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుందని, వినియోగదారుల కోసం ప్రత్యేకంగా "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ను తీసుకొచ్చినట్టు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి. పూతలపట్టు నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్. తెలుగుదేశం పార్టీ నాయకులు యువరాజు నాయుడు. శేషాద్రి నాయుడు. పాల్గొన్నారు.



## వీసీకి బీసీ విద్యార్థి సంఘం సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల ఎస్వీయూ విసిగా బాధ్యతలు చేపట్టిన తాత నర్సింగరావును ఏపీ బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఘనంగా సత్కరిం చారు. ఈ మేరకు ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం విసిని ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియ జేశారు. వర్సిటీలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, పరీక్షా ఫలితాలను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విసిని సత్కరించిన వినయ్, తేజ, గంగాధర్, రమణ, వెంకటేష్ ఉన్నారు.

## గణితశాస్త్ర సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయు గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 22వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరగనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను వీసీ తాత నర్సింగరావు, అధికారులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మాథమాటిక్స్ అండ్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్-2025 అంశంపై మూడు రోజుల సదస్సు జరగనున్నట్లు గణిత శాఖాధిపతి ఆచార్య జయసుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతి నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఓవియస్ రెడ్డి, ఆచార్య భారతి, ఆచార్య సుధాకరయ్య, అకడమిక్ కన్సల్టెంట్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘ నంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెస్సార్ థియేటర్ వద్ద కేక్ కట్ చేసి అభిమానులు, ప్రజలకు పంచిపె ట్టారు. అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, 20 మందికి పైగా ప్రభాస్ అభిమానులు రక్తదానం చేశారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాలను డార్లింగ్ తులసి కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టగా, ముఖ్య అతిథులుగా ఎంకేఎస్ ఫిలిమ్స్ అధినేత శ్రీధర్, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమాన సంఘ సభ్యులు జన, బాలాజీ, అజాద్, వినోద్, లోకేష్, ఉదయ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రమాదకరంగా మారిన వాగు దారి

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాత వెంకటాపురం పంచాయతీ లోని ద్రౌపతి ధర్మరా జులు గుడి వద్ద ఉన్న వాగు నిత్యం కురుస్తున్న వర్షాలు కారణంగా నీరు ప్రవహిస్తున్నదంతో వాగులో సిమెంట్ రోడ్డుపై నీటి ప్రవాహంతో పాచి పేరుకుపోవడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు ఈ దారిలో దాదాపు చుట్టుపక్కల 10 15 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు ఇదే పంచాయతీకి చెందిన రెండు రేషన్ షాపులకు ఇదే దారిలో వెళ్ళవలసి వస్తుండడంతో వృద్ధులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఇకనైనా ఉన్నతాధికారులు కాస్త స్పందించి వీటి మరమ్మత్తులు చేపడితే ప్రజల ప్రాణాలు కాపాడిన వారు అవుతారని ప్రజలు కోరుతున్నారు.



## కోటి సంతకాలకు క్యూ "కట్టిన" విద్యార్థులు

- ఎస్వీయూలో సంతకాల సేకరణకు పోటెత్తిన విద్యార్థులు
- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వెయ్యి సంతకాలు



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం వికృత చేష్టలపై విద్యార్థి లోకం కదం తొక్కారు. వైస్సార్సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో వర్సిటీలో విద్యార్థి సంఘం నాయకులు గురువారం పెద్ద ఎత్తున కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు క్యూ కట్టి కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకుల పిలుపు మేరకు ఎస్వీయూలోని పీజీ విద్యార్థులు పెద్దఎత్తున కోటి సంతకాల కార్యక్రమానికి హాజరయ్యారు. స్వచ్చందరంగా పెద్ద సంఖ్యలో విద్యార్థినులు క్యూలో నిలబడి సంతకాలు చేశారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భారీ స్థాయిలో విద్యార్థులు గళమెత్తడంతో వర్సిటీ ప్రాంగణం హోరెత్తింది. ఇటు అధ్యాపకులు, అటు ఉద్యోగులు సైతం ప్రభుత్వ వైఖరిపై పెద్ద ఎత్తున చర్చించుకోవడం గమనార్హం. రాష్ట్రంలో సుమారు 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసిన కూటమి ప్రభుత్వంపై విద్యార్థి లోకం తిరగబడి కోటి సంతకాల కార్యక్రమంలో భాగస్వామ్యులై గళమెత్తడం వర్ణనాతీతమని వైఎస్సార్సీపీ విద్యార్థి నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం చంద్రగిరి నియోజకవర్గం అధ్యక్షులు చెంగల్ రెడ్డి, ఎస్వీయూ వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, విద్యార్థి విభాగం మండలాల అధ్యక్షులు నక్క హరినాథ్, శేష రెడ్డి, వెంకటరమణ నాయక్, వర్సిటీ విద్యార్థి నేతలు ముని, హరినాయక్, లిఖిత్, సతీష్, మహేష్, నవీన్, నీరజ్ రెడ్డి, సాయి, వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి రూ. 3.4 కోట్లతో నిర్మాణం

- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** రామ కుప్పం మండలంలో వెలసిన వల్లీ సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రూ. 3.4 కోట్ల రూపాయలతో నిర్మించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.ఇందులో భాగంగా నూతన దేవాలయ నిర్మాణం కోసం గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతా రాం, రామకుప్పం మండల పార్టీ అధ్యక్షులు వెంకట రమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామాల్లో తాగునీటి నాణ్యత ఖచ్చితంగా పరిశీలించాలి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మొరసనపల్లి గ్రామ పంచాయతీ నారసింహపల్లి గ్రామం నందు గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎపిఆర్ కుమార్ పర్యటించి ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయబడుతున్న త్రాగునీటి నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున తాగునీటి నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ శుభ్రం చేసి నీటిని సరఫరా చేయనపుడు సచివాలయం అందుబాటులో ఉన్న ఎఫ్ టి కె కిట్ ద్వారా నీటిలోని పీహెచ్,ఆల్కనిటి, కఠినత్వముు, క్లోరైడ్స్, నైట్రే ట్స్, క్లోరిన్, ఫ్లోరైడ్, టీడీఎస్ లను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలని సచివాలయంలోని ఏ. ఎన్.యంలు, ఇంజనీరింగ్ సహాయకులు, పంచాయతి కార్యదర్శులకు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఈ, ఆర్డబ్ల్యుఎస్, ఏఈ మనోజ్ఞ పంచాయతీ కార్యదర్శి అస్మత్ నారాయణ, ఇంజినీరింగ్ ఇంజనీరింగ్ సహాయ కులు టిడిపి లీడర్లు ఏఎన్‌యం, ఆరోగ్య సిబ్బంది, ఫీల్డు అసిస్టెంట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఓజిలి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలోఅల్పపీడనం బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చ రించగా ఓజిలి తహసిల్దార్ పద్మావతి ఓజిలి మండల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉరుములు, మెరుపులు, కారణంగా పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు ఆరుబయట ఉండకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే కరెంటు పోల్స్ సమీపంలో ఉండకూడదన్నారు. కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు వెళ్లాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్ళవద్దని, చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి లేదా, రెవిన్యూ ,పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు.ఏదైనా ప్రమాదం చోటుచేసుకున్నా వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## కాంతమ్మ వర్ధంతి నివాళులర్పించిన టిడిపి నేతలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ తల్లి కాంతమ్మ మరణించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బుధవారం ఆమె మొదటి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల కాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పిఎస్. మునిరత్నం, అలాగే నియోజకవర్గంలోని నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కాంతమ్మ సేవాభావం అందరికీ ఆదర్శమని గుర్తుచేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం నేతలు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై యూరియా బస్తాల పంపిణీ



**నాయుడు పేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం నాయుడుపేట సహకార సంఘం అధ్యక్షులు గుడ్లూరు ప్రభాకర్ నాయుడు రైతులకు సబ్సిడీతో యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, పలువురు రైతులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా మాధవి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం డిప్యూటీ ఎంపీడీవోగా మాధవి గురువారం పదవి బాధ్యతలను చేపట్టారు. డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మాధవిని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఆధార్ క్యాంపులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలకు తెలియజేయడం 24వ తేది అక్టోబర్ 2025 నుండి 30వ తేదీ అక్టోబర్ 2025 వరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మేరకు (5-15) ఏజ్ గ్రూప్ వయసుగల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని తల్లిదండ్రులను పిలిపించి ఆధార్ సెంటర్లకు వెళ్లి కొత్త ఆధార్ కార్డు కానీ, కరెక్షన్స్ గాని చేయించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆధార్ క్యాంపులు స్థలం 1. రాయల్స్ స్కూల్ శాంతిపురం 2. నోబెల్ స్కూల్ - తుమ్మిసి రోడ్డు 3. వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ - శాంతిపురం 4. ఎంపీపీ ఎస్ కేపీ మిట్ట తెలుగు 5. శ్రీ పరమహంస యోగానంద విద్యాలయం కూతేగానిపల్లి బడి ఈడు పిల్లలు బడిబడేట పిల్లలు కూడా చేయించుకునేలాగా ప్రధానోపాధ్యాయులకు చర్యలు తీసుకోవాలి.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా బౌల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 17 బ్యాడ్మింటన్ బాల బాలికలు జిల్లా జట్టు ఎంపిక ఎంపిక పోటీలు శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి ప్రారంభించారు. వాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్లో 150 మంది క్రీడాకారులు బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొన్నారు. బాలుర విభాగంలో ఐదుగురిని బాలికలు విభాగంలో ఐదు మందిని ఎంపిక చేశారు. ఈ ఎంపిక పోటీలు తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ కుమార్ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పీడీలు హేమ కుమార్, భక్తగోపాల్, వినోద్ ,బాబు ,జేమ్స్, రమణ, సురేంద్ర, నిరంజన్, లోకనాథం, కిరణ్, చంగల్ రాయులు, గోపి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## యువతరంగ్లో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ వేదికగా ఇటీవల జరిగిన యువతరంగ్-2025 కల్చరల్ పోటీలలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి పలు బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించి కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ భీమన్న, విజయశ్రీ, కిరణ్ కుమారారాజు, శ్రీదేవి, పాల్గొన్నారు.

## శివాలయం ఆలయంలో కంద షష్టి వ్రతంలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ శిష్ట సౌందర్యవల్లి సదాశివ స్వామి ఆలయం నందు వెలసిఉండు వళ్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నందు గురువారం ఆలయం వద్ద కంద షష్టి వ్రత పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 28వ తేదీ వరకు జరుగును కావున భక్తులు సుబ్రమణ్య స్వామి కి అభిషేక సామాన్లు అలంకరణ పుష్పములు వితరణ చేయువారు ఆలయమునందు స్వామి వారితో చర్చించి పూజా కార్యక్రమం చేయదలచిన వారు పేరు నమోదు చేసుకున్న ఎడల వారి కుటుంబ సభ్యులు పేర్లు నక్షత్రములు గోత్రం ద్వారా స్వామివారికి అర్చన కార్యక్రమం చేయబడును అదేవిధంగా నైవేద్యం సమర్పించి వారు కూడా పేరు తెలియపరచవలసిందిగా ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి రాజు, ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి, రాజేంద్రరెడ్డి,కోశాధికారులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్,జనరల్ సెక్రటరీలు, సుబ్బారాయల్ యాదవ్ సంతానం, ప్రతీత్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు బాబు రెడ్డి, మునస్వామి,రమేష్ బాబు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రార్థిస్తున్నాను.



## పుట్టగొడుగుల పెంపకంపై విస్తృత పరిశోధనలు

- ఉపాధి లక్ష్యంగా రైతులకు, యువకులకు గ్రామీణ మహిళలకు శిక్షణ
- విత్తన ఉత్పత్తికి అవకాశాలు పరిశీలిస్తున్నాం
- ఎన్జీరంగా విసి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మీదేవి



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలో పుట్టగొడుగులు పెంపకంపై విస్తృత పరిశోధనలు చేపడుతున్నామని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి తెలిపారు. పుట్టగొడుగుల జాతీయ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వి.పి శర్మతో కలిసి శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన పుట్టగొడుగుల పరిశోధన కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. అనంతరం పుట్టగొడుగులు ఎలా ఉత్పత్తి చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి చేసిన పుట్టగొడుగులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో 2014 నుంచి ఎస్వీ వ్యవసాయ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకం పరిశోధన కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు విసి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి తెలిపారు. దీని ద్వారా రైతులకు, యువకులకు, గ్రామీణ మహిళలకు శిక్షణను అందించి, తద్వారా వారికి స్వయం ఉపాధి లక్ష్యంగా పుట్టగొడుగులు పెంపకానికి సలహాలు సూచనలు అందిస్తున్నామన్నారు. పుట్టగొడుగులలో 35 శాతం ప్రొటీన్ ఉంటుందని, ఏపిలో బటన్, ఆయిస్టర్, పాల పుట్టగొడుగులను ఎక్కువగా వాడుతున్నారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పుట్టగొడుగుల పెంపకానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. యువత ఈ రంగంలో స్వయం ఉపాధి పొందడంతో పాటు దీనిని ఒక వ్యాపారంగా నిర్వహించడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఇక్కడి పుట్టగొడుగుల పరిశోధన కేంద్రంలో విత్తన ఉత్పత్తి (స్పాన్) చేపట్టడానికి అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలియజేశారు. అనంతరం జాతీయ పుట్టగొడుగుల పరిశోధన కేంద్రం, సోలన్, హిమాచల్ ప్రదేశ్, డైరెక్టర్, డాక్టర్ విపి శర్మ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుతం సంవత్సరానికి నాలుగు లక్షల టన్నుల పుట్టగొడుగుల ఉత్పత్తి జరుగుతుందని, పుట్టగొడుగుల ఉత్పత్తిని పెంచడానికి వాతావరణ పరంగా ఏపీ ఎంతో అనుకూలమైనదన్నారు. ఈ సాగును చేపట్టడానికి అధిక స్థలం అవసరం లేదని, తక్కువ పెట్టుబడితో వ్యవసాయ వ్యర్థాలను వినియోగించుకొని స్వయం ఉపాధిగా చేపట్టవచ్చున్నారు. ఈ రంగంలో ఎంటర్ప్రెన్యూర్స్ గా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా పుట్టగొడుగులకు ఉన్న గణనీయమైన పోషక విలువల కారణంగా ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు, విటమిన్ బి,12డి విటమిన్ పుష్కలంగా ఉండడం వలన కొన్ని రకాల పుట్టగొడుగులకు ఉన్న ఔషధ గుణాల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుట్టగొడుగుల సాగుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. అందువల్ల తిరుపతిలోని వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛంద పరిశోధనా కేంద్రాన్ని ప్రధాన పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనను సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టగొడుగులపై జరుగుతున్న పరిశోధనలను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం రెడ్డి శేఖర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహపరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి, అధ్యాపక, పరిశోధన సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ 16న జరిగే సమావేశానికి అందరూ రండి

-రాయలసీమ ప్రజలకు కుంచం వెంకటసుబ్బారెడ్డి పిలుపు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** "శ్రీ బాగ్" ఒప్పందం ఏర్పడి 88 సంవత్సరాలైనా దానిని అమలు పరచని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లయాలకు వ్యతిరేకంగా నవంబర్ 16న కర్నూలు టౌన్, అంబేద్కర్ భవన్లో జరిగే అఖిలపక్ష సమావేశానికి రాయలసీమ జిల్లాలలోని ప్రజలందరూ హాజరుకావాలని"రాయలసీమ రాష్ట్ర సమితి"జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ఆ కార్యక్రమానికి చెందిన కరపత్రాన్ని రాయలసీమ రాష్ట్ర సమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. 1937 నవంబర్ 16న అప్పటి ఉమ్మడి రాష్ట్రమైన మద్రాసులో కాశీనాధుని నాగేశ్వరరావు ఇంట్లో కోస్తా నాయకులకు,రాయలసీమ నాయకులకు మధ్య శ్రీబాగ్ ఒప్పందం కుదిరింది అన్నారు. అయితే ఆ నిర్ణయం జరిగి 88 ఏళ్లయినా ఇప్పటివరకు ఏ ఒక్క అంశము అమలు కాకపోవడం బాధాకరమన్నారు. ఇప్పుడు తెలంగాణ ఆంధ్ర విడిపోయి 11 ఏళ్లకు పైగా అవుతున్నా, రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా రాజధానిని కోస్తా ఆంధ్రాలో పెట్టి, అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను,ప్రైవేట్ సంస్థల పెట్టుబడులు మొత్తం అక్కడికే తీసుకెళ్లి రాయలసీమ గొంతు కోసిందని మండిపడ్డారు. అందుకే కడప కర్నూలు,చిత్తూరు,అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు,బళ్లారి,చిత్రదుర్గ,కోలార్, తమిళనాడు రాష్ట్రంలోని క్రిష్ణగిరి, వేలూరుతో కలిపి 12 జిల్లాలతో ప్రత్యేక రాయలసీమ ఏర్పాటు సాధనకై పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.

## సౌత్ జోన్ కబడ్డీ టీంకు సెలెక్ట్ ఎంవిఆర్ విద్యార్థులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఈనెల 15వ తేదీ జరిగిన ఇంటర్ కాలేజ్ జెడ్ ఎస్.వి యూనివర్సిటీ గేమ్స్ లో ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ముబారక్, థర్డ్ బీకాం నవ్యశ్రీ, సెకండ్ బి.బి.ఏ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచిన సౌత్ జోన్కు ఎంపికయ్యారు. ఈనెల 23 నుంచి 29 వరకు ఎస్వీ యూనివర్సిటీలో కోచింగ్ క్యాంప్ పాల్గొనవలసిందిగా ఉంటుంది. 29వ తేదీ చెన్నైలో జరిగే సౌత్ జోన్స్ మ్యాచ్లో పాల్గొనాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ సుధా, కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి సెలెక్ట్ అయిన విద్యార్థులకు కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.




## వరద ప్రాంత గిరిజనులకు పునరావాసం, వసతులు కల్పించాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంతాలు గిరిజనులకు ముప్పు ఉందని, వర్షాలకు పనులన్నీ ఆగిపోవడం వలన కూలీకి పోతే గాని గడవని పరిస్థితి గిరిజనులకు ఉందని వారికి ఆపద ఉందని వెంటనే వాళ్లకి తక్షణమే ఆర్థిక సహాయం అందజేసి వారికి పునరావాసం కల్పించాలని తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య ఒక ప్రకటనలో అధికారులను కలిసి విన్నవించారు. గిరిజనులను అధికారికంగా ఆదుకోవాలని. గురువారం తిరుపతి కలెక్టర్ ఆఫీస్ నందు తిరుపతి జిల్లా గిరిజన అధికారి డిటి డబ్ల్యూ ఓ బి. సోమునీ కలిసి గిరిజనులు గురించి వివరించి గిరిజనులను మీరు ఆదుకోవాలని వారికి క్షణమే సహాయం చేసి పునరావాసం కల్పించి మీరు ఆదుకో గలరని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య విజ్ఞప్తి చేయడం జరిగింది. శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో ప్రతి గిరిజన కాలనీలలో అధికారుల పర్యటించి ప్రతి గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## రెజ్లింగ్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 69వ ఏపీ ఎస్ జి ఎఫ్ అండర్19 అంతర్ జిల్లా రెజ్లింగ్ ఛాంపియ న్షిప్ పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు బంగారు వెండి పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ను కైవసం చేసుకున్నారు. ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు విజయవాడ వేదికగా ఈ పోటీలు జరిగాయి. ఈ మేరకు గురువారం 13 జిల్లాల పోటీలలో ఆర్.లక్ష్మీ లావణ్య బంగారు, కె.రెడ్డి జీవన, ఎస్.వైష్ణవి వెండి పతకాలు, కె.శశి రేఖ కాంస్య పతకాలుతో ఛాంపియన్షిప్ కైవసం చేసుకోవడం కళాశాలకు ఎంతో గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను, ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ఆమె అభినందించారు.

## పుంగనూరులో భారీ వర్షం


**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలో గురువారం సాయంత్రం ఈదురుగాలితో కూడిన భారీ వర్షాలు కురిసాయి గంటలకొద్దీ కురిసిన వర్షం వల్ల రోడ్లు మొత్తం జలమయమయ్యాయి. వాహనదారులు రాకపోకలకు అంతరాయం కలిగింది.



## వీసీకి బహుజన ఉద్యోగుల సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇటీవల ఎస్వీయూ నూతన విసిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ తాత నర్సింగరావును జిల్లా బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈమెరకు గురువారం ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగులు విసిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దృశ్యాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ ఎం దామ్లా నాయక్, గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఎం బాలాజీ, అధ్యక్షులు సంగీతం సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి మొండెం పద్మనాభం, వైస్ ప్రెసిడెంట్ జి.కృష్ణ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్ నాయక్, ఎస్ మునీశ్వరయ్య గౌడ్, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎస్సి బక్కర్ వల్లి అసిస్టెంట్ సెక్రటరీ పి. ప్రతాప్, సభ్యులు సురే వాసుదేవ రావు, షేక్ గౌస్ బాషా, పి రాంబాబు, సహదేవ్, దామోదరం, రాజేంద్రప్రసాద్, రెడ్డన్న, సాగ్రమా రాజ్, సిద్దయ్య, శోభన్ బాబు, రాఘవేంద్ర, సాహిద్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటా..ఎమ్మెల్యే



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాయలచెరువు ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు గురువారం అధికారులు కూటమి నాయకులతో కలిసి ఆయన రాయల చెరువు ను సందర్శించారు. రాయలచెరువు ముంపు భూముల మ్యాప్ ను అధికారులతో కలిసి పరిశీలించారు ఈ నేపథ్యంలో చిట్టతూరు కాలేపల్లి పంచాయతీలోని రైతులు తమ గోడును ఎమ్మెల్యే ముందు విన్నవించుకున్నారు పలువురు రైతులు ముంపు గ్రామాల పంటలు మునిగిపోయి నష్టాల్లో ఉన్నామని వాపోయారు పశువులకు గడ్డి కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దీంతో ఎమ్మెల్యే స్పందించి ప్రతి రైతుకు ప్రతి సెంటు భూమికి నష్టపరిహారాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా పశు గ్రాసాన్ని అందిస్తామని వెంటనే వ్యవసాయ అధికారిని పశు సంవర్ధక అధికారులకు రైతులకు పశుగ్రాసం కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రాయలచెరువు కట్టపై నుంచి అనుప్పల్లి వరకు రోడ్డు నిర్మాణం పనులను త్వరలో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల చెరువు అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ కుప్పా త్యాగరాజులు , మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి , చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి చిన్నబాబు, నాయకులు కొట్టే నరసింహారెడ్డి, జెడి జగన్,పసుపులేటి విజయ కుమార్,కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, ఆడి రాజారెడ్డి, డి హరిప్రసాద్, సి వి ప్రసాద్, లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు, కొడవటిగంటి జగదీష్, సుకుమార్ నాయుడు, మల్లి రెడ్డి, రాజేష్ రెడ్డి, చెరుకూరి రవి, వెంకట కృష్ణారెడ్డి, పి శివశంకర్ రెడ్డి, విజయ్ కుమార్, నరసింహారెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

### - స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్**
తిరుపతి పట్టణంలో ఉన్న గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, డివైడర్ల మధ్య మొక్కల నాటి పచ్చదనం పెంచి చక్కగా నిర్వహణ చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య స్మార్ట్ సిటీ అధికారులు, ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులతో మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గరుడ వారధి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, తదితర ప్రాజెక్ట పురోగతిని ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ గరుడవారధి రోడ్ల నిర్వహణ బాగా ఉండాలని, అలాగే ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గరుడవారధి కింద డివైడర్ల మధ్య, కూడళ్లలో పచ్చదనం పెంచేలా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల పనులు డిసెంబర్ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి. ఎం. చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ. రవి, డిసిపీ ఖాన్, డి.ఈ.లు రాజు, శిల్ప, ఏసీపీ లు మూర్తి, మధు,ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రుయా ఆసుపత్రిలో రూ.2 కోట్లతో పనులు ప్రారంభం

**తిరుపతి ( వైద్యం), మేజర్ న్యూస్:**
తిరుపతి రుయాలో ఆసుపత్రిలో రూ. 2 కోట్లతో పనులు ప్రారంభించారని ఈ సందర్భంగా గురు వారం రుయా హాస్పిటల్ సూపర్డెంట్ రాధ ని సత్కరించారు. శ్రీ జనతా సేవా మిత్ర హెల్పింగ్ హాండ్స్ సభ్యులు.శ్రీ జనతా సేవా మిత్ర హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు కిరీటి రెడ్డి మాట్లాడుతూ గతం లో ఎన్నో సమస్యల పట్ల ఫిర్యాదులు తెలిపిన పట్టించుకోలేదు కానీ ఈసారి మా యొక్క నిరసనను ఫిర్యాదుని పట్టించుకోని రుయా హాస్పిటల్ యొక్క పరిస్థితిని మార్చ డానికి సంకల్పం చేసుకున్న రుయా సూపర్డెంట్ రాధా కి తిరుపతి జిల్లా కలెక్టర్ కి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జలిపారు

## లక్కీ ట్రావెల్స్ ఏసీ బస్సు దగ్ధం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** లక్కీ ట్రావెల్స్ ఏసీ బస్సు ఎక్కిన ప్రయాణికులకు లక్కు ఉందా అంటే ఉందనే చెప్పాలి.వివరాల్లోకి వెళితే నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి స్వర్ణముఖి అపార్ట్మెంట్ దగ్గర లక్కీ ట్రావెల్స్ ఏసీ బస్సు కాలిపోయిన ఘటన చోటుచేసుకుంది.స్థానికుల సహాయంతో సమాచారం అందుకున్న నాయుడుపేట డి.ఎస్పీ చెంచు బాబు,నాయుడుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు,ఎస్సై కె నాగరాజు, తహసీల్దార్ సి హెచ్ హరికృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.పోలీసులు కథనం మేరకు నెల్లూరు నుండి బెంగుళూరు కు పెళ్లికి వెళ్లేందుకు కుటుంబ సభ్యులు 27 మంది కలిసి లక్కీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ను బుక్ చేసుకొని నెల్లూరు నుండి బెంగుళూరు పెళ్ళకి వెళ్తుండగా మార్గమధ్యలో 71 వ జాతీయ రహదారి స్వర్ణముఖి అపార్ట్మెంట్ దగ్గర బస్సు లో నుండి ఏసీ పైప్ షార్ట్ సర్క్యూట్ తో పొగలు రావడంతో డ్రైవర్ ఒక్కసారిగా అప్రమత్తం అయ్యి ప్రయాణికులను సురక్షితంగా బయటకు దింపారు.ప్రయాణికులు దిగిన వెంటనే



బస్సులో మంటలు చెలరేగాయి.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది బస్సులో చెలరేగిన మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎవరకి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.దీంతో ఎస్సై కె.నాగరాజు ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గురుదక్షిణామూర్తికి విశేష పూజలు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలు చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎట్టకేలకు పీజీ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ పరిధిలో గత ఏడాది డిసెంబర్ లో జరిగిన ఎంఎ, ఎమ్మెస్సీకి సంబంధించి పలు సెమిస్టర్ ఫలితాలు వర్సిటీ అధికారులు గురువారం విడుదల చేశారు. ఫలితాల విడుదలపై ఇప్పటికే పలు మార్లు అధికారలను విద్యార్థులు నిలదీసి నిరసనలు సైతం వ్యక్తం చేశారు. దీంతో రెండు రోజుల క్రితం పరీక్షల విభాగం అధికారులు, ఉద్యోగులతో నూతన వీసీ సమావేశం ఫలితాల ప్రకటనలపై ఆరా తీశారు. దీంతో అధికారులు స్పందించి ఎట్టకేలకు పీజీ మూడవ సెమిస్టర్కు సంబంధించి పలు కోర్సులకు సంబంధించిన ఫలితాలను ప్రకటించారు. దీంతో విద్యార్థులకు కాస్త ఊరట లభించింది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## మౌలిక వసతులకు నోచుకోని కురుప్పల్లె వర్షాలకు వంతెన కూడా కూల్పోయే ప్రమాదం

**- కుర్రపల్లిలో రోడ్లు ఏర్పాటు చేయాలి**

**- సిపిఎం పర్యటనలో జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్**

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు మండలంలో ఎడతెరపలేని వర్షం కారణంగా సిపిఎం బృందం ఉదయం పలమనేరు 14వ వార్డు కురపల్లిలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటన సందర్భంగా వారు మాట్లాడుతూ... కాలనీ ఏర్పడి ఏడు సంవత్సరాలవుతున్న కనీసం మౌలికవసతులు ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. కాలనీలో రోడ్లు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.500 కుటుంబాలకు గతంలో ప్రభుత్వాలు కాలనీ ఏర్పాటు చేసినప్పటికీ కాలవలు రోడ్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల వర్షం పడితే నడవలేని పరిస్థితి ఉందన్నారు. పేదల నివసిస్తున్న కాలనీపై ఎందుకు వివక్షత అని ప్రశ్నించారు.వీధిలైట్లు కూడా వెలగకుండా రాత్రుల్లో చీకటమయంగా మారడంతో అడవి ప్రాంతంగా మారింది. అదేవిధంగా ఈ కాలనీకి వచ్చే రహదారిలో మొరం పంచాయతీ వద్ద వంతెన వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఉపాధి కోసం పేదలు బయటి వెళ్ళినప్పుడు దొంగతనాలు జరుగుతున్న పరిస్థితి ఉంది పట్టపగలే తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు. సింథటిక్ వాటర్ ట్యాంకులు కూడా దొంగతనానికి పాల్పడుతున్నారు. దీనివలన ప్రజలకు త్రాగే నీరు కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పర్యటనలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా కాలనీ ప్రజలు టైలర్ రామమూర్తి యాషుబ్, బాబు కళావతి మహమ్మద్ బాషా భారతి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ : కలెక్టర్

**చిత్తూరు, మేజర్న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా తాజాగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కంట్రోల్ నెంబర్ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కంట్రోల్ నెంబర్లు 9491077325, 08572-242777 చేశారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు జాగ్రత్త చర్యలకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కుండపోత వర్షాలతో జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు, రిజర్వాయర్లు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించడం, నీటి ఉధృతి దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాగులు, వంకలు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాల వద్ద రెవెన్యూ ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ లేదా ఆయారెవెన్యూ డివిజన్, మండలాల తహసీల్దార్ కార్యాలయాలలోని కంట్రోల్ రూమ్ నంబర్ లకు కానీ ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించియున్నారు.

## 28 అడుగులకు చేరుకున్న జలాశయం నీటిమట్టం

**-ఈ క్రమంలో ఒక గేటు పైకెత్తి 500 క్యూసెక్కులు విడుదలకు ఏర్పాట్లు**

**- అధికారిక వాట్స్ ఆప్ గ్రూపులో ఏఈ ధరణీ కుమార్ ప్రకటన**

**చిత్తూరు, మేజర్న్యూస్:** గురువారం రాత్రి 11 గంటలకు అరణియార్ ఒక గేటును పైకి ఎత్తి నీరు విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ ఏఈ ధరణీ కుమార్ ప్రకటన చేశారు. ప్రాజెక్టు నీటి మట్టం సాయంత్రం 6 గంటలకు 28 అడుగులకు చేరుకున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇన్ ఫ్లో 405 క్యూసెక్కులు ఉండడంతో ఒక గేటును పైకి ఎత్తడం ద్వారా 500 క్యూసెక్కుల నీరు బయటకు ప్రవహించే అవకాశం ఉందని ఆయన వివరించారు. పైనుండి వచ్చే వరద నీటిని లెక్కించి దానికి అనుగుణంగా బయటకు నీటిని పంపుతామని, చివరగా ప్రాజెక్టులో 31 అడుగులు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు గేట్లు ఎత్తే ముందు సైరన్ మోగించడం, అరుణా నదీ పరివాహక ప్రాంత వీఆర్ఓ, పంచాయితీ కార్యదర్శులు, తమిళనాడు అధికారులకు సైతం సమాచారం చేరవేస్తున్నామన్నారు.

## బిజెపి, కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కండి

**- పిసిసి అధ్యక్షురాలు శ్రీ వైఎస్ షర్మిలమ్మ పిలుపు**

**- తిరుపతి నియోజకవర్గంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఇరవై ఒక్క వేల సంతకాలు సేకరణ**



**తిరుపతి రెవెన్యూ, మేజర్న్యూస్:** కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసిసి, పిసిసి పిలుపుమేరకు ఓట్ చోరీకి వ్యతిరేకంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలో సేకరించిన ఇరవై వేల ప్రజా సంతకాలను గురువారం విజయవాడలోని పిసిసి కార్యాలయంలో అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మకు తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, పార్లమెంట్ అధ్యక్షుడు బాల గురవం బాబు, రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ ఈద సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి పిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పార్టీ అన్నారు. వారిని నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని అభివృద్ధి పేరుతో జరుగుతున్న మాయ వెనుక మర్మాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఆరోగ్య శ్రీ ని కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి ఓట్ చోరీకి పాల్పడుతోందన్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి ప్రజా మద్దతును కూడగట్టాలన్నారు. ఇందుకోసం నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఇరవై ఒక్క వేల మంది ప్రజల సంతకాలు సేకరించిన తిరుపతి నగర కమిటీని పీసీసీ అధ్యక్షురాలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్, క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాల్మన్ రాజు, శ్రీ కాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలప దామోదర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై కె. శ్రీకాంత్



**ఓజిలి, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఓజిలి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఓజిలి ఎస్సై కె . శ్రీకాంత్ సూచించారు. వాతావరణ హెచ్చరికలను గమనించి అవసరమైతే తప్ప రోడ్డు ప్రయాణాలు చేయవద్దని ఆయన సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే రహదారులు, వంతెనల మీదుగా ప్రయాణించవద్దని హెచ్చరించారు. తెగిపడిన విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని, వాటిని తాకరాదని స్పష్టం చేశారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే ఎత్తయిన ప్రదేశాల్లో ఫోన్లో మాట్లాడకూడదని, చెట్ల కింద ఉండకూడదని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని, చేపలు పట్టడానికి లేదా ఇతర అవసరాల కోసం చెరువులు, బావులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లవద్దని తెలిపారు. వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పేర్కొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి జగన్ పంచాయతీ కమిటీలు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్టే రానున్న కాలంలో కార్యకర్తల సంక్షేమానికి,రక్షణకు పెద్దపీట వేసి పార్టీ పటిష్టతకు జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తారని జిల్లా ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం చెంగుబళ్ళ కొనేరుకుప్పం పంచాయతీలకు కమిటీల ఏర్పాటుకు సమావేశమయ్యారు. పంచాయతీల్లో కమిటీ మేంబర్లు కీలకమని జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారు ఈ పంచాయతీ కమిటీ పార్టీ



అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి గ్రామ పంచాయతీ పార్టీ కమిటీల నియామకాన్ని చేపడుతు పార్టీకి కష్టపడే వారికి అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండుపాని అన్నారు. మండల పరిధిలోని పార్టీ సమావేశాలు ఏర్పాటు ఒక పంచాయతీకి 15 మందితో పంచాయితీ కమిటీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్ కొండంత అండ అని,కార్యకర్తలకు భీమా సౌకర్యం,గుర్తింపు కార్డులు అందజేయడానికి పార్టీ కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి చెంచగప్ప నడింపల్లి చలపతి సర్పంచ్ భాస్కర్ రామకృష్ణారెడ్డి మురళీమోహన్ రెడ్డి నాయకులు మురుగేష్ శ్రీరాములు మంజు మురళీ గజ్జలరమేష్ విజయ్ హేమంత్ రెడ్డ మనీ సుబ్బు కృష్ణప్ప సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెండు పంచాయతీల్లోనూ పార్టీ అధ్యక్షులు లను ఎన్నుకొన్నారు. కోనేరు కుప్పం అధ్యక్షుడిగా అప్పి రెడ్డి చెంగుబల్ల అధ్యక్షుడిగా పిల్లప్ప సుబ్రహ్మణ్యంని ఎన్నుకున్నారు.

## దారి సమస్య పరిష్కరించి న్యాయం చేయండి

**- మరాఠీ ప్రభాకర్ విజ్ఞప్తి**

**తిరుపతి సిటీ, మేజర్న్యూస్:** తాము కొనుగోలు చేసిన ఇంటి స్థలానికి సంబంధించిన ఐదు అడుగుల స్థలాన్ని మా పక్క ఇంటి వారు దౌర్జన్యంగా నిర్మాణం చేసి ఇంటి లోపలికి వెళ్లే మార్గాన్ని ఆక్రమించారని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దారి సమస్యను పరిష్కరించాలనిస్థానిక జీవకోనకు చెందిన మరాఠీ ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తన భార్య ఢిల్లీషా,స్థలవిక్రేత మునిలక్ష్మీతో కలిసి మాట్లాడారు. 2008లో తిరుపతి నగర పరిధిలోని సర్వేనెంబర్ 11/1లో గల 14.5 అంకణాల స్థలాన్ని ముని లక్ష్మీ అనే మహిళ నుండి తాము కొనుగోలు చేశామన్నారు.గడిచిన 18 సంవత్సరాలుగా కొనుగోలు చేసిన స్థలంలో ఇల్లు నిర్మించుకొని కాపురం ఉంటున్నామన్నారు. అయితే ఇటీవల మా ఇంటి పక్కన గల స్థలాన్ని మునిలక్ష్మీనే అమ్మారని, ప్రస్తుతం ఆ ఇంటిలో నివాసం ఉండే శాంతి రెడ్డి,అతని కుటుంబ సభ్యులు చరణ్,అనూష,విజయ అనే వ్యక్తులు ఆ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేశారు.దానిపై ప్రశ్నిస్తే భౌతికంగా దాడి చేశారని వాపోయారు.ఈ విషయంపై అలిపిరి పోలీస్ స్టేషన్లో ఇప్పటికే ఫిర్యాదు చేశామని,వారి వలన తనకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దారి సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని చేతులెత్తి వేడుకున్నారు.సమావేశంలో శీను,శివ,ధన లక్ష్మి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ మద్యం పాపం నాటి వైసీపీ ప్రభుత్వానిదే..

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కల్తీ మద్యం పాపం నాటి వైసీపీ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు.గురువారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేక రులతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠను దెబ్బతీయాలని ఉద్దేశంతో కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములా తెచ్చారన్నారు. ఐదేళ్ల కల్తీ మద్యం మాఫియా నడిపి వేలకోట్లు దోచుకుని ఇప్పుడు ఏమీ తెలియనట్లు కూటమిపై నిందల మోపుతున్నారని చెప్పారు. అలాగే మద్యం కల్తీ గురించి తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరకోమ న్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థల ను నాశనం చేశారని, రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యాన్ని తయారు చేసి విక్రయించారని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం అదే వైసీపీ మద్యం కల్తీ ఆరోపణలు కూటమి ప్రభుత్వంపై చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి 80 శాతం మద్యం అమ్మకాలు డిజిటల్ పేమెంట్ల ద్వారా జరగడం పారదర్శకతకు నిదర్శనం అన్నారు. మద్యం కల్తీ గురించి జగన్ కు మాట్లాడే అర్హత అసలే లేదన్నారు.మద్యం కుంభకోణంతో ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడంతో పాటు, కల్తీ మద్యంతో వారి ఆరోగ్యాన్ని వైసీపీ నాయకులు పాడు చేశారని విమర్శించారు. వారు చేసిన ఈ కుంభకోణాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయని చెప్పారు. తమ హయాంలో ప్రజలకు ఎలాంటి మేలు చేయని వైసీపీ నాయకులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా వారి వైఖరిలో మార్పులేదన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేస్తున్న అధికారులను వైసీపీ నాయకులు భయపెడుతున్నారని, చట్టబద్ధంగా పని చేసేవారికి కూటమి ప్రభుత్వం నిత్యం అండగానే ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, కడ అడ్వైజరీ మెంబర్ రాజ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మరియు నాలుగు మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు. కల్తీ మద్యం తయారీకి సూత్రధారులు, పాత్రధారులు వైసీపీ నేతలే : కల్తీ మద్యం తయారీకి ఆద్యులు జగన్ రెడ్డి, అతని పార్టీ నేతలు అని కూటమి నేతలు ఆరోపించారు.వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో ఆఫ్రికాలో కల్తీ మద్యం వ్యాపారం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. కల్తీ మద్యం తయారు చేస్తున్నారని వారి కంపెనీని కామెరూన్ ప్రభుత్వ మంత్రి సీజ్ చేసింది నిజం కాదా అని నిలదీశారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డిలు జగన్ రెడ్డి బినామీలు కాదా అని మంత్రి అడిగారు.'వైసీపీ నేత మల్లాది విష్ణు బార్‌లో నకిలీ మద్యం తాగి ఆరుగురు చనిపోతే అతనికి ఎమ్మెల్యే టికెట్ ఎలా ఇచ్చారు జగన్ రెడ్డి? అని విమర్శించారు.

## రాజీవ్ నగర్‌లో వర్షపు నీరు మళ్లింపు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణంలొ కురుస్తున్న భారీ వర్షాలకు రాజివ్ నగర్ లో పలు కాలనీలు నీట మునిగాయి. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి సమస్యను చెప్పగా వెంటనే స్పందించి శ్రీకాళహస్తి మునిసిపల్ అధికారులను పంపించి జెసిబి సహాయంతో నీట మునిగిన కాలనీలను బాగు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వార్డులో సభ్యులు మాట్లాడుతూ సమస్యను చెప్పిన వెంటనే పరిష్కారం చూపడంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎప్పుడూ ముందుంటారని హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రహీమ్ భాయ్, కరీం, ఫ్రూట్ మీర్జా, ఆరిఫ్, సుబహాన్, తదితరులు పాల్గొన్నారు. ఫోటో జెసిపి తో వర్షపనీరుమల్లిస్తున్న దేశం నాయకులు

## గాజుల మండ్యం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి రైతులని ఆదుకోండి

### జనసేన పార్టీ నేత పి హరికృష్ణ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్సీ నాగబాబు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి లు వెంటనే స్పందించి గాజుల మన్యం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించి తిరుపతి జిల్లా రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ నేత పర్వతాల హరికృష్ణ ఒక ప్రకటనలో కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం గాజులు మన్యం సమీపంలో రైతులు కొరకు రైతులే ఏర్పరచుకున్న షుగర్ ఫ్యాక్టరీని గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని రాజకీయ పార్టీ ముసుకు దొంగలు ఆ ఫ్యాక్టరీ ని క్లోజ్ చేయించారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం చుట్టు పక్కల సుమారు ఒక వంద గ్రామాలు ప్రజలతో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో రైతులకు అనుకూలంగా దీక్ష చేయడం జరిగింది. ప్రభుత్వం ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం అని దాట డుగులు వేసింది కానీ రైతుకి ఈ రోజుకి ప్రయోజనం జరగలేదు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చుట్టు పక్కల నియోజకవర్గాలలో కూటమి ప్రభుత్వానికి అశేష జనాదరణ ఉంది రైతుల్లో ముఖ్యంగా పవన్ కళ్యాణ్ కి విపరీతమైన అభిమానం ఉంది కాబట్టి త్వరలో గాజుల మన్యం దరిదాపుల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ ని ఓపెన్ చేసి వేలాది మంది రైతులకు సహకరించగలరని కోరారు.

## సూర్య చౌదరి ఆధ్వర్యంలో ప్రభాస్ జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ 46 వ జన్మదినం వేడుకలు శ్రీకాళహస్తిలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మొదటగా సూపర్ బజారు సర్కిల్‌లో బాణా సంచాకాల్చి, కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, తదుపరి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,బ్రెడ్డు పాకెట్స్, బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో సూర్య చౌదరి, రాము, కిషోర్, గంగాధరం దిలీప్, ఇంకా ప్రభాస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన జైల్ సింగ్



**పలమనేరు మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడిని పలమనేరు పట్టణా నికి చెందిన జైల్ సింగ్ సేట్ దీపావళి సందర్భాన్ని పురస్కరించుకొని మర్యాద పూర్వకంగా కలిసి పండ్లు, స్వీట్స్ అందించడం జరిగిందన్నారు. తాను పౌల్ట్రీ ఫార్మ్ కు సంబంధించి మెటీరియల్ ప్రజలకు సరఫరా చేస్తున్నానన్నారు. ఇంకను పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదేశంతో..

# కల్వర్టును పరిశీలించిన తిరుపతి ఆర్డీఓ



**చంద్రగిరి మేజర్ న్యూస్** బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడనం వలన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నాగయ్య గారిపల్లి మార్గంలో స్వర్ణముఖి నదిపై ఉన్న కల్వర్టు స్వల్పంగా దెబ్బతినింది. ఈ విషయాన్ని స్థానిక కూటమ నాయకులు ద్వారా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలుసుకుని వెంటనే స్పందించి అధికారులను ఆదేశించారు. వెంటనే కల్వర్టును పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరడంతో, పరిస్థితిని పరిశీలించేందుకు తిరుపతి ఆర్డిఓ, ఎమ్మార్వో, ఆర్ అండ్ బి డిఈ, మరియు ఇరిగేషన్ ఏఈ ఘటనాస్థలికి వచ్చి పరిస్థితిని పరిశీలించారు. వర్షం ప్రభావంతో కల్వర్టు మరింత దెబ్బతింటే రాకపోకలకు అంతరాయం కలగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.పరిశీలన సమయంలో స్థానిక టిడిపి నాయకులు అధికారులతో కలిసి ఉన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి..

### - తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** తోట్టంబేడు మండలంలొ అర్హత గల నిరుద్యోగులు అందరూ 25.10,2025 వతేదీ విక్రమ్ డిగ్రీ కాలేజీలొ ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి వారు నిర్వహించు జాబ్ మేళాను సద్వినియోగించు కోవలసినదిగా తోట్టంబేడు మండలం మండల పరిషత్ అధివృద్ధి అధికారి పి. సురేంద్రనాథ్ తెలియజేశారు.